ప్రజల మాట
ప్రగతి బాట

అందోల్ / నారాయణఖేడ్ నియోజకవర్గాలు


అందోల్ : జోగిపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు


నిజాంపేట : నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులు


మునిపల్లి : గ్రామాల్లో మహిళకు నమస్కరించి ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్


మునిపల్లి : మేళసంగంలో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

# విపక్షాలది అధికార దాహం

- హామీలిస్తారూ.. ఢిల్లీకి పోతారు
- సీఎం కేసీఆర్ చెప్తాడూ.. ఇచ్చేస్తాడు
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- కాంగ్రెస్ వస్తే రాష్ట్రాన్ని అమ్ముకోవడం ఖాయం
- అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్


సిర్గాపూర్ : ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

కల్హేర్, నవంబర్ 17: రాష్ట్రానికి వచ్చే సంపదను ప్రజల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి పంచిపెట్టే బీఆర్ఎస్ రావాల్నా.. ప్రజా సంపదను దోచుకుతిని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన కాంగ్రెస్ కావాల్నా.. ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం కల్హేర్‌లోని ఒడ్డెర సంఘం అధ్యక్షుడు గాంధారి, అంజయ్య, వెంకటేశం, గంగారాం, చిన్న అంజయ్య, రమేశ్, సాయిలు, కంది కుమార్, రాములమ్మ, యాదమ్మ, సత్యమ్మ, పోచయ్య, రాజేశ్, సాయిలు, బాబుతో పాటు 50మంది బీజేపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత ప్రజలను ఆంధ్రపాలకులు పెట్టిన గోసను మర్చిపోకూడదన్నారు.

**తెలంగాణలో పక్కాగా ఎగరేది బీఆర్ఎస్ జెండానే**

వట్‌పల్లి, నవంబర్ 17: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముకోవడం ఖాయమని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో అల్లాదుర్గం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలోని శివాజీయూత్, రజక సంఘం నుంచి 63మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌నే అధికారంలోకే తేవాలని ప్రజలే కోరుకుంటున్నారని, కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని 6 గ్యారింటీలు కాదు.. 60 గ్యారెంటీలు ఇచ్చిన ప్రజలు నమ్మరని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి**

కంగ్టి, నవంబర్ 17: బీఆర్ఎస్ హయాంలోనే కంగ్టి మండలం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి తడ్కల్‌లో మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

**బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**

తడ్కల్ గ్రామానికి చెందిన సుమారు 200మంది బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

**పోచాపూర్‌లో భారీగా చేరికలు**

సిర్గాపూర్, నవంబర్ 17 : మండలంలోని పోచాపూర్‌లో బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నీటి సంఘం మాజీ చైర్మన్ సాయిలుతో పాటు 40కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.

**50మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరికలు**

నిజాంపేట, నవంబర్ 17 : మండలంలోని దామర్‌చెరువు గ్రామానికి చెందిన 50మంది యువకులు శుక్రవారం వైస్ ఎంపీపీ సాయిరెడ్డి నేతృత్వంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో కల్హేర్ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, సర్పంచ్ జగదీశ్వరాచారి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రాంచందర్, సంతోశ్‌కుమార్ ఉన్నారు.

**ఎమ్మెల్యేకు మద్దతు తెలిపిన నాయీ బ్రాహ్మణులు**

మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణుల ఆరు కుటుంబాలు నారాయణఖేడ్ ఎమ్మెల్యే గెలుపుకోసం పూర్తిస్థాయి మద్దతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మాణం చేశాయి.

**కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం**

మునిపల్లి, నవంబర్17 : మండలంలోని తాటిపల్లి, లోనికుర్దు, మనుసాన్‌పల్లి, మేళసంగం, మొగ్దుంపల్లి గ్రామాల్లో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి మంగళహరతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మోసపురిత మాటలు నమ్మి ఓటేస్తే రాష్ట్రంలో కారు చీకట్లు తప్పవన్నారు.

**బీఆర్ఎస్‌ను మరోసారి దీవించండి**

నారాయణఖేడ్, నవంబర్ 17: గులాబీ జెండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటుందని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ మండలం బండ్రాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన పక్షంలో ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో తొలిగిపోతాయన్నారు.


కంగ్టి : తడ్కల్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


రాయికోడ్ : ఇంటింటికి ప్రచారం చేస్తున్న ఆత్మకమిటీ చైర్మన్ విఠల్


నిజాంపేట : ఎమ్మెల్యే మద్దతు తెలుపుతున్న నాయీబ్రాహ్మణులు

## గ్రామాల్లో నిఘా పటిష్టం చేయాలి

హత్నూర, నవంబర్ 17 : గ్రామాల్లో నిఘా పటిష్టం చేయాలని సంగారెడ్డి ఎస్పీ రూపేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం హత్నూర పోలీస్‌స్టేషన్‌తో పాటు మల్కాపూర్, దౌల్తాబాద్ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అలజడులు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి భద్రత పటిష్టం చేయాలన్నారు. కాగా వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి కేటాయించి అక్రమ మద్యం, నగదు రవాణా జరుగకుండా నివారించాలని సూచించారు. రాత్రి వేళలలో గ్రామాల్లో గస్తీ నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమవుతూ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం, సీఐ వేణుకుమార్, ఎస్ఐ సుభాశ్ పాల్గొన్నారు.



వట్‌పల్లి : పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్


నారాయణఖేడ్ : యువకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


హత్నూర : దౌల్తాబాద్ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలిస్తున్న సంగారెడ్డి ఎస్పీ రూపేశ్‌కుమార్


హత్నూర : దౌల్తాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎంపీపీ నర్సింహులు


కంగ్టి : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డి


కంగ్టి : పోచమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి